గురువారం, ఏప్రిల్ 04,
2024

4
PM

నినాదం
నిఖార్సైన జర్నలిజం

Smart E






హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసు లో మరో సంచలనం వెలుగు చూసింది. దర్యాప్తు అధికారులు సైతం అవాక్కయ్యే అంశాలు ఈ కేసులో వెలుగు చూస్తున్నాయి. తాజాగా ఎమ్మెల్యేల కొనుగోలు కేసు ఎపిసోడ్ హైలైట్ అవుతోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు రావు.. గువ్వల బాలరాజు, రోహిత్ రెడ్డి, రేగా కాంతారావు, బీరం హర్షవర్ధన్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేసినట్లు తెలిసింది. ఈ సంభాషణల ఆధారంగానే గత ప్రభుత్వం అలర్ట్ అయినట్లు పోలీసుల విచారణలో తేలిందని సమాచారం. అలాగే ఎమ్మెల్యే కొనుగోలు ఎపిసోడ్‌లో బీఎల్ సంతోష్, తుషార్ కోసం ఢిల్లీ, కేరళకు ప్రత్యేక బృందం ఒకటి వెళ్లింది. దీనికోసం సిట్ టీం స్పెషల్ ఫ్లైట్‌ను వినియోగించింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో సంచలనం..

# ఆ ఫ్లైట్ బీఆర్ఎస్ నేతదేనట..

ఆ ఫ్లైట్ బీఆర్ఎస్ నేతకు చెందినదిగా తాజాగా అధికారులు గుర్తించారు. స్పెషల్ ఫ్లైట్‌ను అక్రమంగా వాడుకున్నట్టు విచారణలో తేలింది. ప్రస్తుతం ఫ్లైట్ ఓనర్‌ను విచారించేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. స్పెషల్ ఫ్లైట్‌లో ఎవరెవరు వెళ్లారనే విషయమై అధికారులు ఆరా తీస్తున్నారు. ఎస్ఐబీ కేంద్రంగా సాగిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ అదనపు ఎస్పీ వేణుగోపాల్‌రావును పంజాగుట్ట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదనపు ఎస్పీ హోదాలో రిటైర్ అయ్యాక.. ఆయన ఎస్ఐబీలో ఓఎస్డీ హోదాలో పనిచేయడం గమనార్హం..! బుధవారం ఉదయమే ఆయనను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. సాయంత్రం 5 గంటల వరకు విచారించారు. ఈ సందర్భంగా ఆయన నుంచి కీలక సమాచారాన్ని రాబట్టినట్లు తెలిసింది. ట్యాపింగ్ చేసిన తీరును వేణుగోపాల్ వివరించినట్లు సమాచారం. ఇటీవల అరెస్టయిన టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును విచారించిన సందర్భంలో వేణుగోపాల్ పేరు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే..! ఎన్నికల సమయంలో ఏర్పాటు చేసిన 'స్పెషల్ టాస్క్' టీంలలో.. వేణుగోపాల్ సైబరాబాద్ బృందాలకు నేతృత్వం వహించినట్లు రాధాకిషన్ రిమాండ్ రిపోర్ట్ చెబుతోంది.

# నేతన్నలపై కాంగ్రెస్‌కు ఎందుకింత కక్ష..?: కేటీఆర్



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి )కి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి కేటీఆర్బ హిరంగ లేఖ రాశారు. నేతన్నలపై కాంగ్రెస్ సర్కారు కక్ష కట్టిందని, ఎందుకింత కక్ష అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా?... కార్మికులు రోడ్డున పడ్డా కనికరించరా?.. అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. పదేళ్ల తరువాత సమైక్యరాష్ట్రం నాటి సంక్షోభం తెలంగాణలో ఏర్పడిందని అన్నారు.

నేతన్నల బతుకులు ఆగం అయ్యేలా కాంగ్రెస్ విధానాలు ఉన్నాయని, నేతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అర్డర్లు అపేసిందని మండిపడ్డారు.గతంలో మాదిరిగా నేతన్నలకు చేతినిండా అర్డర్లు వేంటనే ఇవ్వాలని, బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వడంతోపాటు ఎన్నికల కోడ్ వల్ల ఆపిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చేనేత మిత్రా వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని.. ప్రస్తుతం అందుతున్న అన్నీ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. అవసరం అయితే మరింత సాయం చేయాలని సూచించారు. కేవలం గత ప్రభుత్వంపై దుగ్దతతో నేతన్నల పొట్ట కొట్టడం సరైంది కాదన్నారు. రైతన్న మాదిరే, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధకరమని, వస్త్ర పరిశ్రమను ఆదుకోకపోతే కాంగ్రెస్ సర్కార్ భారీ మూల్యం చెల్లించక తప్పదని కేటీఆర్ అన్నారు.

## కొడుకుకు తల్లి మోరల్ సపోర్ట్ అవసరమన్న కవిత తరపు లాయర్..



న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయి జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు కోర్టులో గురువారం విచారణ ప్రారంభమైంది. ఈడీ దాఖలు చేసిన కౌంటర్‌పై కవిత తరపు న్యాయవాదులు రిజాయిన్డెర్లు ఫైల్ చేశారు. కుమారుడి పరీక్షల నేపథ్యంలో మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఒక పిటిషన్, ఈడీ కస్టడీ ముగియడంతో రెగ్యులర్ బెయిల్ ఇవ్వాలని దాఖలైన పిటిషన్లపై ప్రస్తుతం వాదనలు కొనసాగుతున్నాయి. కవిత తరపున సీనియర్ కౌన్సిల్ అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపిస్తున్నారు.

## ఎస్ఎ-2 పరీక్షలు వాయిదా..

ప్రకటించిన తెలంగాణ విద్యాశాఖ



02

## రైతులకు పరిహారం ఇవ్వడంలో

# రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యం

## ... హైకోర్టు సంచలన తీర్పు

**వరంగల్, ఏప్రిల్ 4: భూనిర్వాసితులకు పరిహారం ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించడమే కాకుండా... కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోని వరంగల్ ఆర్డీవో అధికారులకు తెలంగాణ హైకోర్టు షాక్ ఇచ్చింది. వరంగల్ ఆర్డీవో కార్యాలయం జప్తునకు హైకోర్టు ఆదేశాలు జారీ చేయడం సంచలనం రేపుతోంది. ఓ భూమి విషయంలో రైతులు పరిహారం ఇవ్వడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహిరంచడంతో కోర్టు ఈ మేరకు తీర్పునిచ్చింది. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం శాయంపేట సమీపంలో టెక్స్ టైల్స్ పార్క్ కోసం రైతులు తమ భూములనిచ్చారు. అయితే భూమిని ఇచ్చిన రైతులకు ఇంత వరకు పరిహారం అందలేదు.**

అధికారులను అడిగినప్పటికీ ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో బాధిత రైతు సముద్రాల స్వామి, అతని కూతురు వెన్నెల హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన న్యాయస్థానం.. భూ నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. అయితే కోర్టు ఆదేశాలను కూడా రెవెన్యూ అధికారులు పెడచెవిన పెట్టారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కోర్టు.. ఆర్డీవో కార్యాలయం జప్తునకు ఆదేశించింది. వెంటనే న్యాయవాదలు ఆస్తులు జప్తు చేసేందుకు ఆర్డోవో కార్యాలయానికి వచ్చారు. విషయం తెలిసిన రెవెన్యూ అధికారులు ఆస్తుల జప్తుపై అడ్వకేట్‌లతో సంప్రదింపులు జరుపుతున్నారు.

### మంచిర్యాలలోనూ ఇలాంటి ఘటనే...

కాగా.. గత నెలలో మంచిర్యాల జిల్లా కోర్టు కూడా ఇలాంటి తీర్పునే వెలువడించింది. 40 ఏళ్లుగా ఓ మహిళ న్యాయపోరాటం చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో మంచిర్యాల ఆర్డీవో కార్యాలయాన్ని జప్తు చేయాలంటూ జిల్లా కోర్టు తీర్పునిచ్చింది. జిల్లాలోని కోటపల్లి మండలం పారుపల్లి గ్రామానికి చెందిన అజ్మీరా బేగం అనే మహిళకు చెందిన భూమిని అధికారులు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా స్వాధీనం చేసుకున్నారు. గ్రామ శివారులో 478, 480 సర్వే నెంబర్లోని దాదాపు 23 ఎకరాల 27 సెంట్ల భూమిని అధికారులు తీసుకున్నారు. దీంతో తనకు న్యాయం చేయాలంటూ సదరు మహిళ.. కోర్టును ఆశ్రయించింది. 40 ఏళుగా సుదీర్ఘ పోరాటం చేస్తున్న మహిళను నష్ట పరిహారం ఇవ్వాలని కోర్టు ఆదేశించినప్పటికీ.. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో.. ఆర్డీవో కార్యాలయాన్ని జప్తు చేయాలంటూ న్యాయస్థానం ఆదేశించింది. ఆలస్యంగా తమ తప్పు తెలుసుకున్న ఆర్డీవో అధికారులు మహిళతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేశారు.



# కవితదే మాస్టర్ మైండ్..

## ఈడీ సంచలన కామెంట్స్..

అవినీతి కార్యకలాపాల్లో ఉన్న మహిళకు బెయిల్ ఇవ్వకూడదని ఈడీ బలంగా వాదించింది. ఒకవేళ బెయిల్ ఇస్తే ఆధారాలు, సాక్ష్యాలను ప్రభావితం చేస్తారని కోర్టుకు తెలియజేసింది. కవితకు వ్యతిరేకంగా అనేక ఆధారాలు ఉన్నాయని ఈడీ స్పష్టం చేసింది. లిక్కర్ స్కామ్‌ను ప్లాన్ చేసిందే కవిత అని ఆరోపించారు.

02



02

## జులైలో ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్‌పై సదస్సు

### మంత్రి శ్రీధర్ బాబు



02

**హైదరాబాద్ :** ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్‌పై విస్తృత పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం హైదరాబాద్‌లో టెక్‌హబ్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. జులైలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై సదస్సు నిర్వహిస్తామన్నారు. ఏఐ సిటీకి 200 ఎకరాలు కేటాయించామన్నారు. అలాగే స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేసి ఐటీ పరిశ్రమ అవసరాలు తీరుస్తామని పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ పరిశ్రమను రాష్ట్రమంతా విస్తరించేలా చేయడమే తమ లక్ష్యం అన్నారు.

# మేడ్చల్ జిల్లాలో బీఆర్ఎస్‌కు మరో షాక్

**హైదరాబాద్:** మేడ్చల్ జిల్లాలో బీఆర్ఎస్‌కు మరో షాక్ తగిలింది. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ నీలా గోపాల్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరనున్నారు. మేయర్‌తో పాటు ఆరుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. ఇవాళ మధ్యాహ్నం గాంధీభవన్‌లో దీపాదాస్ మున్షి సమక్షంలో చేరికలు ఉండనున్నాయి. ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ మైనంపల్లి హనుమంతరావు చేరికల విషయంలో స్పీడ్ పెంచారు.

## ఈ సమ్మర్‌లో బీరు ప్రియులకు కష్టమే..!

తెలంగాణలో త్వరలో బీర్ల రేట్లు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయా? అందుకు గ్రేటర్‌లో తాగునీటి కొరతే కారణమా? డిమాండ్‌కు తగ్గట్లు బీర్లను బ్రూవరీలు సప్లై చేయలేకపోతున్నారా? అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. ఇది నిజంగా మందుబాబులకు చేదు వార్తనే చెప్పాలి.

### ఇదీ సంగతి...

భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో తెలంగాణలో నీటి కొరత తీవ్రంగా ఉంది. తాగు నీటికి కూడా ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మరోవైపు బీర్ల తీయారీపై కూడా నీటి కొరత ప్రభావం చూపుతోంది. గ్రేటర్‌లోని బీర్ల తయారీ కంపెనీలపై నీటి ఎద్దడి ఎఫెక్ట్ భారీగానే పడుతోంది. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బీర్ల అమ్మకాలు, ఉత్పాదనపై పెను ప్రభావం చూపే అవకాశాలు

## కొమురంభీం జిల్లాలో

# ఏనుగు అలజడి..

## రైతు బలి..



02

**కొమురంభీం:** జిల్లాలో ఏనుగు అలజడి సృష్టించింది. చింతల మానేపల్లి మండలం, బూరెపల్లి శివారులో ఏనుగు దాడిలో రైతు మృతి చెందాడు. దీంతో సమీప గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మహారాష్ట్ర అటవీ ప్రాంతం నుంచి కొమురంభీం జిల్లా లోకి ఏనుగు ప్రవేశించింది. రైతును హతమార్చిన తర్వాత లంబాడీ హెటీ, గంగాపూర్ వైపు ఏనుగు వెళ్లిపోయింది.

# ఈ సమ్మర్‌లో బీరు ప్రియులకు కష్టమే..!



కనిపిస్తున్నాయి. సిటీలోని తాగునీటి జలాశయాల్లో నీటి కొరత ఏర్పడింది. హైదరాబాద్‌లోని బీర్ల తయారీ కంపెనీలకు రోజుకు 44 లక్షల లీటర్ల నీళ్ల వినియోగం ఉంటుంది. గత నెలలో 48,71, 668 కేసుల బీర్ల విక్రయాలతో ఎక్సైజ్ శాఖకు రూ.1458 కోట్ల రాబడి వచ్చింది. అయితే డిమాండ్‌కు అనుగుణంగా బీర్లను బ్రూవరీలు సప్లై చేయలేని పరిస్థితి. 1999 తర్వాత తొలిసారిగా బీర్ల తయారీపై ఎఫెక్ట్ పడింది. బీర్ల కొరతతో రేట్లు భారీగా పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. సింగూరు, మంజీరా జలాశయాల నుంచి 44 లక్షల లీటర్లు నీరు ఆయా బ్రూవరీలకు అవసరం ఉంటుంది. బీర్ల కంపెనీలు.. నీటి వినియోగం


బ్రూవరీ నీటి పరిమాణం (లక్షల లీటర్లు)

ఎస్ఎబి మిల్లర్ ఇండియా (15లక్షల లీటర్లు)

యునైటెడ్ బ్రూవరీస్, మల్లేపల్లి (12లక్షల లీటర్లు)
యునైటెడ్ బ్రూవరీస్, కోత్లాపూర్ (5లక్షల లీటర్లు)
కార్ల్స్‌బెర్గ్ ఇండియా (7 లక్షల లీటర్లు)
క్రౌన్ ఇండియా (5లక్షల లీటర్లు).

గ్రేటర్‌లో పరిస్థితి ఏంటంటే?...
కాగా.. తెలంగాణ గత ఆరు నెలల్లో దాదాపు 57శాతనికి పైగా వర్షపాతం లోటు ఏర్పడింది. ఇటు గ్రేటర్ పరిధిలోనూ నీటి కొరత రోజు రోజుకు పెరుగుతోంది. భూగర్భజలాలు అడుగంటి పోవడంతో నగరవాసులు ట్యాంకర్ల కోసం జలమండలిని సంప్రదిస్తున్న పరిస్థితి. గత మార్చి నెలలోనే దాదాపు 1.68లక్షల ట్యాంకర్ల నీటిని జలమండలి సరఫరా చేసిందంటే నీటి కొరత ఏ విధంగా అర్థం చేసుకోవచ్చు.

## చందాపూర్ కెమికల్ ఫ్యాక్టరీ బాధితులను పరామర్శించిన హరీష్‌రావు



సంగారెడ్డి, ఏప్రిల్ 4: జిల్లాలోని హత్నూర మండలం చందాపూర్ కెమికల్ ఫ్యాక్టరీలో గాయపడి సంగారెడ్డి ఎంఎన్ఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను మాజీ మంత్రి హరీష్‌రావు పరామర్శించారు. ఈ ఘటనకు సంబంధించి కలెక్టర్ వల్లూరు క్రాంతితో హరీష్‌రావు ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ ప్రమాదం దురదృష్టకరమన్నారు. బాధితులను ఆదుకోవడంలో యాజమాన్యం, ప్రభుత్వం విఫలం అయ్యాయని విమర్శించారు. సహాయ చర్యలు కూడా సరిగ్గా జరగలేదని.. బాధితుల గోడు వినడం లేదన్నారు. ప్రమాదంలో గాయపడ్డవారిని గాలికి వదిలేశారని మండిపడ్డారు. కుటుంబాలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

# కొమురంభీం జిల్లాలో ఏనుగు అలజడి.. రైతు బలి..



కొమురంభీం: జిల్లాలో ఏనుగు అలజడి సృష్టించింది. చింతల మానేపల్లి మండలం, బూరెపల్లి శివారులో ఏనుగు దాడిలో రైతు మృతి చెందాడు. దీంతో సమీప గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మహారాష్ట్ర అటవీ ప్రాంతం నుంచి కొమురంభీం జిల్లా లోకి ఏనుగు ప్రవేశించింది. రైతును హతమార్చిన తర్వాత లంబాడీ హెటీ, గంగాపూర్ వైపు ఏనుగు వెళ్లిపోయింది. సమాచారం అందుకున్న అటవీ శాఖ సిబ్బంది బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నారు. తిరిగి మహారాష్ట్ర అడవుల్లోకి పంపేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాగా ఏగు దాడిలో మృతి చెందిన రైతు శంకర్ కుటుంబానికి మంత్రి కొండా సురేఖ రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు.
మంద నుంచి విడిపోయిన ఏనుగు దారి తప్పింది... తోటి వాటి కోసం వెతుకుతూ వెర్రెత్తింది... ప్రాణహిత నది దాటి మిర్చి తోటలోకి వచ్చింది... అదిలించబోయిన రైతును కాళ్లతో తొక్కి చంపింది. కుమ రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో చోటు చేసుకున్న ఈ దుర్ఘటనలో ఆ రైతు అక్కడికక్కడే మృతి చెందాడు.
చింతలమానేపల్లి మండలంలోని బూరెపల్లిలో బుధవారం ఈ ఘటన జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం..
తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన చింతలమానేపల్లి అటవీ ప్రాంతం నుంచి బూరెపల్లి గ్రామ శివారులోకి వచ్చిన ఏనుగు అక్కడే ఉన్న మిర్చి తోటలోకి ప్రవేశించింది. ఆ సమయంలో అల్లూరి శంకర్(56) అనే రైతు, అతడి భార్య అక్కడ పనుల్లో ఉన్నారు. ఏనుగును గమనించిన శంకర్ దాన్ని తరిమేందుకు ప్రయత్నించగా అతడిపై దాడి చేసింది. కాళ్లతో తొక్కగా తీవ్రగాయాలైన శంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. శంకర్ భార్య విషయం గ్రామస్థులకు చెప్పడంతో పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. పోలీసులు, అటవీశాఖ అధికారులూ చేరుకున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. జిల్లాలో ఇటువంటి ఘటన జరగడం ఇదే తొలిసారి. ఈ ఘటనపై అటవీ శాఖ అధికారి ఒకరు మాట్లాడుతూ... తెలంగాణలో ఏనుగుల సంచారం లేదన్నారు. ప్రాణహిత నదికి అవతలవైపు మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో 70 నుంచి 75 ఏనుగుల మంద సంచరిస్తోందని తెలిపారు. వీటిలో ఒక మగ ఏనుగు దారి తప్పి నది దాటి ఇవతలికి వచ్చిందని వెల్లడించారు. అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ శంకర్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. కొము రంభీం జిల్లా: ఏనుగు దాడిలో మరో రైతు మృతి చెందాడు. పెంచికల్ పేట్ మండలం, కొండపల్లి గ్రామ శివారు పంట పొలంలో పోచయ్య అనే రైతును ఏనుగు హతమార్చింది. దీంతో అటవీ గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలో ఉన్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది

## కాంగ్రెస్ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ల నియామకం



హైదరాబాద్ సిటీ: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రేటర్‌లోని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కో-ఆర్డినేటర్లను టీపీసీసీ నియమించింది. కొన్నింటికి ఇద్దరిని నియమించారు. శేరిలింగంపల్లి-పటేల్ రమేష్?రెడ్డి, మల్కాజిగిరి-వంగాల వెంకన్నగౌడ్ కుత్బుల్లాపూర్-బండ్రు శోభారాణి, పటాన్‌చెరు-బండి శ్యామ్‌గౌడ్, కూకట్‌పల్లి-కోటంరెడ్డి వినయ్‌రెడ్డి, ఉప్పల్-రాచమల్ల సిద్దేశ్వర్, ఎల్‌బీనగర్-అల్లం భాస్కర్, యడవల్లి సంతోష్ చౌదరి, మహేశ్వరం-నేరెళ్ల శారద, మొగుళ్ల రాజిరెడ్డి, రాజేంద్రనగర్-సంకెపల్లి సుధీర్‌రెడ్డి, ముషీరాబాద్-కె.గౌరీశంకర్, మలక్‌పేట-బీఎన్‌రెడ్డి, అంబర్‌పేట-వరలక్ష్మి, అఫ్జర్ యూసఫ్‌జహీ, ఖైరతాబాద్-యాదగిరిగౌడ్, జూబ్లీహిల్స్ పీసరి మహిపాల్‌రెడ్డి, కోట్ల శ్రీనివాస్, సనత్‌నగర్-జి.నాగభూషణం, నాంపల్లి-కొప్పుల ప్రవీణ్‌కుమార్, కార్వాన్-శ్రీధర్‌గౌడ్ గడ్డం, గోషామహల్-ముత్తినేని వీరయ్య, జె.ధనలక్ష్మి, చార్మినార్-జావిద్ అక్రం, చాంద్రాయణగుట్ట-యుజ్మా షకీర్, యాకత్‌పురా-షేక్ యాసిన్, బహదూర్‌పురా-సంజయ్‌కుమార్ యాదవ్, సికింద్రాబాద్- శంభుల శ్రీకాంత్‌గౌడ్, కంటోన్మెంట్ మోతె రోహిత్ నియమితులయ్యారు.

## మేడ్చల్ జిల్లాలో బీఆర్ఎస్‌కు మరో షాక్

హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికలు తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులు తీసుకొచ్చాయి. ఒక పార్టీ పేకమేడలా కూలుతుంటే.. మరో పార్టీ మాత్రం అంతకంతకూ ఎదుగుతోంది. అవేంటనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. మేడ్చల్ జిల్లాలో బీఆర్ఎస్ కు మరో షాక్ తగిలింది. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ నీలా గోపాల్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరనున్నారు. మేయర్‌తో పాటు ఆరుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. ఇవాళ మధ్యాహ్నం గాంధీభవన్ లో దీపాదాస్ మున్షి సమక్షంలో చేరికలు ఉండనున్నాయి. ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ మైనంపల్లి హనుమంతరావు చేరికల విషయంలో స్పీడ్ పెంచారు.

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్‌ను వేగవంతం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి పెద్ద ఎత్తున వలసలు కొనసాగుతున్నాయి. బడా బడా నేతలు సైతం బీఆర్ఎస్ను వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారు. మేడ్చల్ జిల్లాపై మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ మైనంపల్లి హనుమంతరావు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ముఖ్యంగా అక్కడ మల్లారెడ్డి హవాను పూర్తిగా తగ్గించాలని చూస్తున్నారు. ఈ క్రమంలోనే చేరికలకు మరింత పదును పెట్టి అక్కడ బీఆర్ఎస్‌ను దెబ్బ మీద దెబ్బ కొడుతున్నారు.

### కొడుకుకు తల్లి మోరల్ సపోర్ట్

# అవసరమన్న కవిత తరపు లాయర్..


**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయి జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు కోర్టులో గురువారం విచారణ ప్రారంభమైంది. ఈడీ దాఖలు చేసిన కౌంటర్‌పై కవిత తరపు న్యాయవాదులు రిజాయిన్డెర్లు ఫైల్ చేశారు. కుమారుడి పరీక్షల నేపథ్యంలో మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఒక పిటిషన్, ఈడీ కస్టడీ ముగియడంతో రెగ్యులర్ బెయిల్ ఇవ్వాలని దాఖలైన పిటిషన్లపై ప్రస్తుతం వాదనలు కొనసాగుతున్నాయి. కవిత తరపున సీనియర్ కౌన్సిల్ అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తున్నారు.**

**ఈ సందర్భంగా ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ జడ్జిమెంట్‌ను అభిషేక్ మను సింఘ్వీ కోర్టులో లేవనెత్తారు. కుమారుడికి పరీక్షలు ఉన్నాయని.. అందుకే బెయిల్ మంజూరు చేయాలని కోరుతున్నామన్నారు. పరీక్షల సమయంలో తల్లి మోరల్ సపోర్ట్ ఉండాలన్నారు. ప్రధాని మోదీ చాలా సందర్భాలలో పిల్లల పరీక్షల సన్నద్ధతపై లెక్చర్ ఇచ్చారని కోర్టుకు తెలిపారు. పరీక్షల సమయంలో పిలల్లకు తల్లి మద్దతు ఉండాలని.. తల్లి అరెస్ట్, పరీక్షల నిర్వహణ పిల్లోడిపై ప్రభావం ఉంటుందన్నారు. తండ్రి ఉన్నాడు కానీ న్యాయ పోరాటంలో ఉన్నారని లాయర్ సంఘ్వీ కోర్టుకు తెలియజేశారు.**

**కవితకు మహిళగా, లేజిస్లేచర్‌గా బెయిల్ పొందొచ్చుని.. తన కుమారుడికి తల్లి సపోర్ట్ కావాలన్నారు. కవిత కొడుకు భయంలో ఉన్నాడన్నారు. తల్లితో ఉన్న ఆత్మీయత, అనుబంధాన్ని ఎవరూ తీర్చలేరన్నారు. మన కుటుంబాలకు ఓ విధానం ఉందని.. తల్లి పాత్ర చాలా కీలకమని చెప్పుకొచ్చారు. కొడుకు హైదరాబాద్‌లో ఉన్నాడని.. తల్లి జైల్లో ఉందని.. తండ్రి కోర్టు కేసుల కోసం ఢిల్లీలో ఉన్నారని కవిత తరపు న్యాయవాది మను సంఘ్వీ న్యాయస్థానానికి తెలిపారు. ఇంకా వాదనలు కొనసాగుతున్నాయి.**

# కవితదే మాస్టర్ మైండ్..

## ఈడీ సంచలన కామెంట్స్..




ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సంచలన కామెంట్స్ చేశారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారి ఎమ్మెల్సీ కవిత అని ఆరోపించారు. గురువారం నాడు కవిత బెయిల్ పిటిషన్‌పై రౌజ్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. ఈడీ దాఖలు చేసిన కౌంటర్‌పై రీజాయిన్డెర్లు ఫైర్ చేశారు కవిత తరపు న్యాయవాదులు. కుమారుడికి పరీక్షల నేపథ్యంలో మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఒక పిటిషన్, మధ్యంతర బెయిల్‌పై ఒక పిటిషన్‌పై విదానలు వినిపిస్తున్నారు అభిషేక్ మను సింఘ్వి. బెయిల్ పిటిషన్‌పై వాదనల సందర్భంగా ఈడీ తన వాదనలు బలంగా వినిపించింది. కవితపై షాకింగ్ కామెంట్స్ చేసింది.

అవినీతి కార్యకలాపాల్లో ఉన్న మహిళకు బెయిల్ ఇవ్వకూడదని ఈడీ బలంగా వాదించింది. ఒకవేళ బెయిల్ ఇస్తే ఆధారాలు, సాక్ష్యాలను ప్రభావితం చేస్తారని కోర్టుకు తెలియజేసింది. కవితకు వ్యతిరేకంగా అనేక ఆధారాలు ఉన్నాయని ఈడీ స్పష్టం చేసింది. లిక్కర్ స్కామ్‌ను ప్లాన్ చేసిందే కవిత అని ఆరోపించారు. ఫోన్ డేటా మొత్తాన్ని డిలీట్ చేశారని ఆరోపించారు. తాము అడిగిన ప్రశ్నలకు కూడా సమాధానం ఇవ్వలేదన్నారు.

విచారణ సమయంలో మొత్తం 10 ఫోన్లను కవిత ఇచ్చారని, కానీ అవి మొత్తం ఫార్మాట్ చేసినవేనని కోర్టుకు వివరించింది ఈడీ. ఈ కేసులో విచారణ సందర్భంగా నోటీసులు ఇచ్చిన తరువాత 4 ఫోన్లను ఫార్మాట్ చేశారని ఆరోపించారు. ఈ కేసులోని నిందితులు వందల డిజిటల్ డివైజ్లను ధ్వంసం చేశారన్నారు. అప్రూవర్‌గా మారిన వ్యక్తిని తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పవద్దంటూ కవిత బెదిరించారని ఆరోపించారు. అంతేకాదు.. కవితకు వ్యతిరేకంగా సేకరించిన ఆధారాలను జడ్జికి సమర్పించారు ఈడీ తరపు న్యాయవాది.

## వారికి వెంటనే వైద్య పరీక్షలు చేయించాలి : ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



**నల్లగొండ :** మున్సిపాలిటీ శాఖలో నిర్లక్ష్యం అలుముకుంది. ప్రజలకు తాగునీటినందించే వాటర్ ట్యాంకు లను నిత్యం తనిఖీ చేసే సమయం కూడా అధికారులకు లేదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం నాగార్జునసాగర్‌లో కోతులు పడి చనిపోయిన వాటర్ ట్యాంక్‌ను ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర కుమార్, నోముల భగత్‌తో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. వాటర్ ట్యాంకులో పడి కోతులు చనిపోయిన నీళ్లు తాగి ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే వారికి వైద్య పరీక్షలు చేయించాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ నాయకులు పాలన గాలికి వదిలేసి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. తెలంగాణలో దోచుకుని ఢిల్లీకి ముడుపులు పంపేందుకే రేవంత్ రెడ్డి సర్కార్ బిజీగా ఉందని ఆరోపించారు. ఇప్పటికి గ్రామాల్లో తాగునీరు లేక ప్రజలు అల్లాడుతున్నారు. సాగునీటికి నీళ్లు అందించమంటే కూడా ప్రభుత్వానికి చేతకాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ బయటకి రాగానే ప్రాజెక్టుల నుంచి నీళ్లను వదిలారని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో తాగు నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎస్ఏ-2 పరీక్షలు వాయిదా..

### ప్రకటించిన తెలంగాణ విద్యాశాఖ



**హైదరాబాద్ :** ఒకటి నుంచి తొమ్మిదో తరగతి వరకు నిర్వహించే ఎస్ఏ-2 పరీక్షలకు సంబంధించి ప్రభుత్వం కీలక అప్డేట్ ఇచ్చింది. ఈ పరీక్షలను ఏప్రిల్ 15వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు విద్యాశాఖ అధికా రులు ప్రకటించారు. ఏప్రిల్ 15 నుంచి 22వ తేదీ వరకు ఎస్ఏ-2 పరీక్షలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 23వ తేదీన ఫలితాలు ప్రకటించి, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం స్కూళ్లకు వేసవి సెలవులు ప్రకటించనున్నారు. ఒకటి నుంచి ఏడో తరగతి వరకు ఉదయం 9 గంటల నుంచి 11:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. 8వ తరగతికి ఉదయం 9 నుంచి 11:45 గంటల వరకు, 9వ తరగతికి ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఎస్ఏ-2 పరీక్షల వాయిదాను డీఈవోలు, స్కూళ్ల ప్రిన్సిపల్స్, విద్యార్థులు గమనించాలని అధికారులు సూచించారు.

## పలు జిల్లాలకు వర్ష సూచన.. ఎల్లో అలెర్ట్ జారీ..!

**తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు చేరాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఎండలకు తోడు వడగాలులు సైతం వీస్తుండడంతో జనం అల్లాడుతున్నారు. గురువారం అత్యధికంగా నల్గొండ జిల్లాలో నిడమనూరులో 43.5 డిగ్రీలకు ఉష్ణోగ్రత రికార్డయ్యింది. తీక్య తండా (నల్గొండ)లో 43.4, ధరూర్ (జోగులాంబ) 43.4, పెబ్బేరు (వనపర్తి) 43.3, నాంపల్లె (నల్గొండ) 43.2, కోరట్‌పల్లి (నిజామాబాద్) 43.1, బుగ్గబావి గూడ (నల్గొండ) 43.1, తిరుమలగిరి (నల్గొండ) 43.1, తెల్దేవరపల్లె (నల్గొండ) 43, వద్దేపల్లి (జోగులాంబ) 43 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు టీఎస్‌డీపీఎస్ పేర్కొంది.**




# నెలాఖరున గల్ఫ్ దేశాల్లో పర్యటించనున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

గత అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం గల్ఫ్ దేశాలలో మృతి చెందిన వలస కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లింపులను ప్రారంభించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి తెలంగాణ గల్ఫ్ కార్మికుల ఐక్య కార్యాచరణ సమితి (గల్ఫ్ జెఏసి) బృందం కృతజ్ఞతలు తెలిపింది. గల్ఫ్ హామీల అమలుకు ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే శ్రీకారం చుట్టడం అభినందనీయమని ఎన్నారైలు అన్నారు.

బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ ఆధ్వర్యంలో టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ డా. బీఎం వినోద్ కుమార్, గల్ఫ్ జేఏసీ చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్, ఖతర్ ఎన్నారై దాసరిపల్లి మిథిల, టీపీసీసీ ఎన్నారై సెల్ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ప్రవాసీ మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షులు స్వదేశ్ పరికిపండ్ల, గల్ఫ్ వలసల విశ్లేషకులు మంద భీంరెడ్డి బుధవారం సీఎంను కలిసారు.

ఈ సందర్భంగా డా. బీఎం వినోద్ కుమార్ మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి మానవత్వంతో వ్యవహరిస్తున్నారని అన్నారు. సమగ్ర ఎన్నారై పాలసీ, గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అన్నారు. హైదరాబాద్‌లో ఈ నెల 15 తర్వాత గల్ఫ్ సంఘాల ప్రతినిధులతో సీఎం ఎ. రేవంత్ రెడ్డి సమావేశం అవుతారని మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ తెలిపారు. ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా ఈ నెలాఖరుకు గల్ఫ్ దేశాలలో పర్యటిస్తారని ఆయన అన్నారు.

